"గొంతు తియ్యగా వుంటుంది."

ఆ మాట ఎవరైనా చెప్పినా, ఏ పుస్తకంలోనైనా చదివినా నాకెంతో నవ్వొచ్చేది. వినటానికి బాగున్నంతమాత్రాన తియ్యగా వున్నట్లేనా?

కాని....ఈ రోజు ఆ మాటకు అసలైన అర్థం లాగా ఆ గొంతు విన్పించింది.

ఆ కంఠంలోని మాధుర్యానికి మనసు పరవశించింది.

ఇంకా ఇంకా మాట్లాడితే బాగుంటుందన్పించింది. కాని....నేనొక బాధ్యత గల ఉద్యోగిని. ఆ కోమలకంఠి ఒక టెలిఫోన్ ఆపరేటర్.

ఎన్నిసార్లు డయల్ చేసినా నాకు కావాల్సిన నెంబరు రాక రాంగ్ నెంబరు రావటంతో టెలిఫోన్ ఆపరేటర్ సహాయం కోరవలసి వచ్చింది.

మొదటిసారిగా ఆ గొంతు టెలిఫోన్‌లోంచి వింటేకాని...మాటల్లో తేనెలూరటం, పాటల్లో అమృతం వలకటం వంటి మాటలకు అర్థం తెలియలేదు.

అప్పట్నించి నాకు కావాల్సిన నెంబరు డయల్ చేసుకోవటం మానేసి తప్పనిసరిగా ఆమెను అడగటం మొదలుపెట్టాను.

ఎంతో ప్రయత్నం మీద ఆ రోజు ఆమె పేరు తెలుసుకోగల్గాను.

"ఏమిటీ మధ్య మీరు కొత్తగా కన్పిస్తున్నారు" ఉషారుగా ఇంట్లోకి అడుగుబెట్టిన నన్ను పరీక్షగా చూస్తూ అన్నది రాణి.

గతుక్కుమన్నాను. "అబ్బే! ఏం లేదే" నా మాట తడబడింది.

"ఏదో వుంది. నాకు చెప్పకుండా మీరు దాస్తున్నారు" దబాయించింది.

"అవును. ఒక విశేషం వుంది. చెప్పనా?"

ఆత్రంగా ముందుకు జరిగింది.

"మనం వారం రోజుల్నించి ప్రొద్దున్నే వెళ్ళి రాత్రికి వస్తున్నాము. ఒకళ్ళని ఒకళ్ళు పలకరించుకొనే తీరుబాటు కాని....కబుర్లు చెప్పుకొనేందుకు కాస్త టైము కాని దొరకటం లేదు. కాస్సేపు ఫోన్‌లోనైనా మాట్లాడదామంటే ఆఫీసు అవర్సులో ఫోన్ చెయ్యటం నిషేధించావు కదా! అలాంటిది, ఈ అందమైన సాయంకాలం మనమింత తీరికగా దగ్గరగా వున్నందుకు నాకెంత ఆనందంగా వుందో నీకెలా చెప్పను రాణీ!" రాణీని దగ్గరకు తీసు



# మగజాతికి మరోపేరు

"శ్రేయజ"

కుంటూ అన్నాను.

"సర్లెండి సరసం! ఇంకా ఏ గొప్ప సంగతో చెబుతారనుకున్నాను." దూరంగా జరుగుతూ అన్నది.

"ఈ రోజు నుండీ నాకు నైట్‌డ్యూటీ" గుర్తు చేస్తున్నట్లుగా అన్నది.

"నీకేమిటి నాక్కూడా నైట్‌డ్యూటీయేగా! ఈ వారం రోజులు నిన్ను ఆఫీసువరకు భద్రంగా దింపే బాడీగార్డ్‌ని." కొంచెం కోపంగా అన్నాను.

మెత్తగా నవ్వింది రాణి.

"తాళికట్టాక తప్పుతుందా? పోనీ ఉద్యోగం మానెయ్యనా?"

నెలకోసారైనా ఈ మాట అనకుండా వుండదు.

"నీకిష్టం లేకపోతే మానెయ్య" నసుగుతున్నట్లు అన్నాను.

"మానేసి ఇంట్లో వూర్కే కూర్చోవటమేగా. మానెయ్యను లెండి!" నవ్వుతూ అన్నది.

రాణి ప్రతిమాటా చిరునవ్వుతోనే మాట్లాడుతుంది. ఆ నవ్వువల్ల రాణి కళ్ళు అందంగా మెరుస్తాయి.

మా ఇంటికి ఒక ఫర్లాంగు దూరంలో రాణి పని చేసే టెలిఫోన్ ఎక్చేంజ్ వుంది. తనకు నైట్‌డ్యూటీ వున్నప్పుడు తోడుగా వెళ్ళి రాణిని దింపి, నేను సెకండ్‌షో సినిమాకు వెళ్తాను. తరుచూ అలా జరుగుతూనే వుంటుంది.

మర్నాడు నేను ఆఫీసుకు వెళ్తూనే ప్రమీలకు డయల్ చేశాను. రిసీవర్ చేతిలోకి తీసుకున్న శబ్దం విని 'హలో' అన్నాను ఆత్రంగా.

'హలో ఏం కావాలి?' అవతలి వ్యక్తి గొంతు వింటూనే నీరసపడిపోయాను.

"ప్రమీలగారు లేరా?" గొంతు పెకలించుకొని అన్నాను.

'సారీ! ఆవిడకీ వారమంతా నైట్‌డ్యూటీ!' రిసీవర్ని నెమ్మదిగా హుక్ మీద పెట్టేశాను.

ఆ సాయంత్రం ప్రమీల గురించి రాణీని అడుగుదామనుకొని మానేశాను.

ఈ ఆడవాళ్ళు ఎంత త్వరగా అభిమానాలు పెంచుకుంటారో, అంత త్వరగా అనుమానాలూ పెంచుకుంటారు.

అందుకే మౌనంగా వూరుకున్నాను. అదీగాక ప్రమీల సంగతి నాకొక్కడికే పరిమితం కావాలన్న కోరిక కూడా వుంది.

ఆ వారం రోజులు ఉత్సాహాన్ని ఎవరో వూదేసినట్లుగా నీరసపడిపోయాను.

"ఏమిటీ మధ్య మీరు డల్‌గా వుంటున్నారు" కాఫీ ఇచ్చి నన్ను నఖశిఖ పర్యంతం పరీక్ష చేస్తూ అడిగింది రాణి.

'ఏమీ లేదు.' మౌనంగా కాఫీ అందుకొని తాగాను.

## [లోకజ్ఞానం – సమాధానాలు]

1. ఫ్రాన్స్‌లోని మోడెన్ అన్న వూరు దగ్గర డిసెంబర్ 12, 1917 న సైనికులని తీసుకు వెళుతున్న రైలు — పట్టాలు తప్పడంతో 550 మంది చనిపోయారు. అంతకన్న ఘోరమైన ప్రమాదం మార్చి 12, 1944న సాలెర్నోలో జరిగింది. 512 మందిని పొట్టన పెట్టుకున్న ఈ రైలు ప్రమాదం వంటిది—చరిత్రలో అంతకు ముందు ఎన్నడూ జరగలేదు. పొడవైన సొరంగం గుండా రైలు ప్రయాణం చేస్తూండగా ఇంజన్ ఆగిపోయింది. సొరంగంలో లభించిన కొద్ది ఆక్సిజన్‌నూ ప్రయాణీకులు ఎంతసేపు పీల్చగలరు? ఆ ఆక్సిజన్ కూడా అయిపోవడంతో ఊపిరాడక, ఒడ్డున పడి కొట్టుకున్న చేపల్లా విలవిలలాడుతూ ప్రాణాలు విడిచారు ప్రయాణీకులు.

2. అంగ్‌కర్‌వత్ గుడి, కంబోడియాలో వుంది. వైశాల్యం 402 ఎకరాలు.

3. మైకలేంజిలో అనే ఇటలీదేశస్తుడు. ఆయన చిత్రకారుడే కాక శిల్పి కూడా. తన గురించి చెప్పుకునేటప్పుడాయన తను మొదట శిల్పినని ఆ తరువాతే చిత్రకారుడిననీ అంటారు. ఆయన చెక్కిన శిల్పాలలో ప్రసిద్ధిగాంచినవి పియటా, డేవిడ్, మోసెస్, రాత్రి – పగలు (డే అండ్ నైట్), సూర్యోదయం (డాన్) మొదలైనవి. ఆరు వేల అడుగుల విస్తీర్ణంగల సిస్టైన్ ఛాపల్ ఉపరి భాగం ఆయన చిత్రాలతో అలరారుతోంది. సిస్టైన్ ఛాపల్ వేదిక వెనుకని అలంకరించిన 'లాస్ట్ జడ్జిమెంట్' ఆయన చిత్రించిన చిత్రాలన్నిటిలో గొప్పదిగా పేర్కొనబడుతోంది.

4. దక్షిణాఫ్రికాకి చెందిన క్రిస్టియన్ బెర్నార్డ్. 1967వ సంవత్సరంలో.

5. కొన్ని వందల లక్షల నక్షత్ర సముదాయంతో ఏర్పడిన దారినే 'పాలబాట' లేక 'మిల్కీ వే' అంటారు. వీటి కాంతి ఆకాశం నుండి వచ్చే నదీ ప్రవాహంలా వుంటుంది. పాశ్చాత్యులు మిల్కీ వే అని పిలిచే దాన్నే మన పూర్వీకులు 'ఆకాశగంగ' అని పేరు పెట్టి, దానికి ఎన్నో కథలు చెబుతారు. ఈ ఆకాశగంగలోని ఒక భాగమే భూమి మీద ప్రవహించే గంగ అని కూడా ఒక కథ ప్రచారంలో వుంది. మైలికలు తిరిగినట్టుండే ఈ 'మిల్కీ వే' ఒక స్థిరమైన వేగంతో తిరుగుతూ కాంతి పుంజాల్ని విరజిమ్ముతూ వుంటుంది. పదివేలమైళ్ళ వేగంతో ప్రయాణం చేసే రాకెట్‌లో ఈ చివర వున్న సూర్యుడి దగ్గర్నుంచి ఆ చివర వున్న ప్లూటో గ్రహం దాకా ప్రయాణం చెయ్యడానికి నాలుగు సంవత్సరాల రెండు నెలలు పడుతుంది; 'పాలదారి' (మిల్కీ వే)లోని ఒక చివరినుండి మరో చివరకి ప్రయాణం చెయ్యడానికి అరవైఏడు కోట్ల సంవత్సరాలు పడుతుందిట!

6. అనకొండ. తెలుగు పేరులా వుంది కదూ. కానీ యిది మన దేశంలోని పాము కాదు. దక్షిణ అమెరికాలో కనిపించే ఈ పాము పొడవు 37½ అడుగులుట!

7. చెకొస్లోవేకియా రాజధాని ప్రేగ్‌లోని స్ట్రాహూ స్టేడియం. ఈ స్టేడియంలో రెండు లక్షల నలభయి వేలమంది ప్రేక్షకులు ఎటువంటి యిబ్బందీ లేకుండా పోటీలు తిలకించవచ్చు.

8. దక్షిణ అమెరికాలోని అమెజాన్‌నది. పొడవు 4,195 మైళ్ళు.

9. కెర్రిపాకర్. ఆస్ట్రేలియాకి చెందిన కోటీశ్వరుడు. క్రికెట్ చరిత్రలో యింతవరకు అమలులో వున్న సిద్ధాంతాలన్నిటిని ఛేదించి దాదాపు ఏభైమంది ఆరితేరిన ఆటగాళ్ళని అతివ్యయ ప్రయాసలతో కూడగట్టుకుని వెలుగు విరజిమ్మే దీపాల మధ్య రాత్రిపూట ఈ పోటీలని ప్రారంభించడానికి నిశ్చయించుకున్నాడు. పాకర్ ఆస్ట్రేలియాలోని ఒక టెలివిజన్ సంస్థకి అధిపతి. అతననుసరించే పద్ధతి చెల్లదంటూ కొందరు అతని మీద కేసు పెట్టారు. ప్రస్తుతం కోర్టులో సాగుతున్న ఆ కేసు అట్లా వుండగా అతని 'ఆటగాళ్ళు' పోటీలకి సిద్ధమవుతున్నారు. అతని పేరిటనే ఈ పోటీలకి 'పాకర్' సీరీస్ అని పేరు వచ్చింది.

10. స్టార్‌లీ. ఇంగ్లండు దేశస్తుడు. 1884లో కనిపెట్టాడు.

"ఈ మధ్య ఒక విశేషం జరిగింది చెప్పనా?" కుతూహలం రేకెత్తించే గొంతుతో అన్నది.

"ఏమిటి?" ఈసారి ముభావంగా వుండలేక పోయాను.

"ఎవరో ఒకతను రోజూ ఫోను చేసి నా గొంతును తెగ మెచ్చుకుంటున్నాడు. ఫోన్‌లోనే పాటలు పాడమంటాడు." అతని మాటలు గుర్తొచ్చినట్లున్నాయి. నవ్వుకుంటూ అన్నది.

"ఎవరతను?" కంగారుగా అడిగాను. అప్పటికే నాకు చెమటలు పట్టేశాయి.

"ఎవరో మాధవరావులెండి" జవాబు చెప్తూనే.... "అదేమిటి అలా అయిపొయ్యారు." తన చీరకొంగుతో నా నుదుట చెమటను తుడుస్తూ అన్నది.

"మీరు ఇలాంటి కేసు ఎప్పుడైనా విన్నారా?" ఓరగా నన్ను చూస్తూ అన్నది.

"లేదే....అయినా నాకిలాంటివి ఇంట్రెస్టు వుండవు. కాకపోయినా తీరుబడి వుండదు" అంటూనే బాత్రూమ్‌లోకి దూరిపోయాను. అప్పుడు గాని నేను ఊపిరి పీల్చలేకపోయాను. నేను ప్రమీలతో మాట్లాడే విషయం రాణీ పసిగట్టిందా? లేక ప్రమీలే మాటల మధ్యలో ఎప్పుడయినా చెప్పిందా? కాకపోతే నిజంగా ఆ మాధవరావెవరో రోజూ రాణీకి ఫోను చేస్తున్నాడా? ఎటూ తేల్చుకో లేకపోయాను.

కాని....ఆ మాధవరావుగాడు రాణీని మెచ్చుకుంటున్నాడని తెలియగానే నా గుండెలో సన్నని మంట బయల్దేరింది.

*

నా ముందున్న టేబుల్ మీద ఫోను చూడగానే అప్రయత్నంగా ప్రమీల గుర్తుకొచ్చింది. వెంటనే డయల్ చేశాను.

'హలో....' మృదువైన ఆ మధురస్వరం వినగానే...."హలో నేను మధుసూదన్ని మాట్లాడుతున్నాను. కులాసానా?" ఉత్సాహంగా అన్నాను.

అలా అయిదు నిముషాలు ప్రమీలతో మాట్లాడగానే నాకు కొత్త శక్తి వచ్చినట్లుగా వుంది. ఉత్సాహంతో మనసు ఉరకలు వేస్తున్నట్లుగా వుంది.

ప్రమీల మాటలు మంచి టానిక్‌లాగా బలాన్ని యివ్వగలవని నాకు అర్థమయింది.

ఎటువంటి అభ్యాసమూ లేకుండా ఆరేళ్ళ పసి వయసులోనే అందరినీ తన గాన మాధుర్యంతో ఆకట్టుకుంది ఒక అమ్మాయి - ఆమె పేరు శైలజ.

# గాయని శైలజ



ఆ తరువాత ఆ అమ్మాయి ఎన్నో కచేరీలలో పాడింది. బాగా పాడగలదన్న పేరూ తెచ్చుకుంది. అంత పిన్నవయసులోనే అందరినీ ఆకర్షించిన ఆమె పాట వినాలన్న కుతూహలం నాకు కలిగింది.

అందులో ప్రముఖ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాడుతోందనగానే సాధారణంగా అందరికీ కలిగే ఆసక్తే నాకూ కలిగింది. నాలాగే అందరి కళ్ళూ రంగస్థలం మీదే వున్నాయి. ఒక ప్రముఖ గాయకుడితో కలిసి పాడే అవకాశం అంత చిన్నవయసులో కలగడం ఆ అమ్మాయి అదృష్టం. ఇంతకీ ఎవరా శైలజ?.... ఎట్లా వుంటుంది?..అన్న ప్రశ్నలు ఉదయించాయి.

ఇంతలో సన్నగా, అమాయకత్వాన్ని వెదజల్లే చూపులతో స్టేజి మీదికి వచ్చింది ఆ అమ్మాయి. బంగారువన్నె జరీగల లేత గులాబి రంగు పావడా, దానిమీదకి సరిపోయే ముదురు గులాబి రంగు జాకెట్టు—ధరించింది. 'ఆ అమ్మాయే శైలజ' అని తెలియగానే ఆశ్చర్యపోయాను.

సంగీతం ప్రారంభమయింది. శైలజ పాట ప్రారంభించింది. అతి సునాయాసంగా ఏ మాత్రం అలసట లేకుండా సన్నగా, చక్కగా, కమ్మగా పాడుతోందా చిన్నారి.

కార్యక్రమం పూర్తి కాగానే అభినందించడానికి వెళ్ళాను. సిగ్గు దొంతరలు ఆ అమ్మాయిని విడిచి పెట్టలేమో అనిపించింది. గాత్రసంగీతం తనకిష్టమని లయతో కూడిన ఏ పాటయినా వినగానే వెంటనే ఆ పాట అందుకోగలనని — చెప్పే శైలజ సంప్రదాయబద్ధమైన సంగీతంలో ఎటువంటి శిక్షణా పొందలేదు. అయినా శాస్త్రీయ సంగీతానికి దగ్గరలో వున్న ఎలాంటి పాటయినా సులభంగా పాడగలదు! అనేక సంగీత పోటీలలో పాల్గొని ఎన్నో బహుమతులు కూడా పొందింది.

శైలజలోని 'గాయని'ని గుర్తించి ప్రోత్సాహమిచ్చిన ఘనత – ఆమె అన్నగారైన బాలసుబ్రహ్మణ్యానికి దక్కుతుంది. అన్నగారితో కలిసి–శైలజ అనేక కచ్చేరీలలో పాల్గొన్నది.

స్టేజి మీద పాడుతున్నప్పుడు ఎక్కడా అసహజమైన ముఖ కవళికలుగాని. చేతులు కదల్చడం గాని ఆ అమ్మాయిలో నాకు కనిపించలేదు.

'మార్పు' తెలుగు చిత్రంలో పాడడంతో- శైలజ సినీరంగ ప్రవేశం కూడా చేసింది. ప్రస్తుతం ఆమె నెల్లూరులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతోంది. ఆమె వయసు పదమూడేళ్ళు! డాక్టర్ కావాలని తన ఆశయంట! 'కానీ పరీక్షల సమయాల్లో పాట కచ్చేరీలు రావడం వల్ల తప్పనిసరిగా పరీక్షలు మానెయ్యాల్సి వస్తోంది' అంటుంది విచారంతో శైలజ.

తన గురించి అడిగితే-సిగ్గుతో ముకుళించుకుపోయే శైలజలో భావికాలపు గాయనిగా రాణించడానికి తగిన శక్తిసామర్థ్యాలు చాలా కనిపించాయి నాకు.

—క. కు

రెండు రోజులు గడిచాక ఎందుకో ఆ ప్రశ్న రాణీని అడగాలనిపించింది.

"మళ్ళీ ఆ మాధవరావుగాడు ఎప్పుడైనా ఫోన్ చేశాడా?" సాక్స్ తొడుక్కుంటూ అడిగాను.

"ఆయనకది అలవాటయిపోయింది" ఒకసారి నా ముఖంలోకి చూసి నెమ్మదిగా నవ్వి బూట్లు పాలిష్ చూస్తూ కూర్చుంది.

నాకు ఒళ్ళంతా నిప్పుసెగ తగిలినట్లు మండిపోయింది.

అతనికి మాట్లాడటం అలవాటయిందనకపోతే తనకే మాధవరావుతో మాట్లాడందే తోచదనచ్చుగా .... విసురుగా రాణీ చేతిలోంచి బూట్లు లాక్కున్నాను. అబ్బ! ఈ ఆడవాళ్ళు. నిజంగా వీళ్ళను నమ్మటమంత బుద్ధితక్కువ పని ఇంకోటి లేదు. నా తల పగిలిపోతున్నది. ఆవేశంతో నా ఒళ్ళంతా వేడెక్కిపోయింది. ఇంకొక్క క్షణం కూడా రాణీ ముందు వుండలేక, వెళ్తున్నాననైనా చెప్పకుండా కోపంగా స్కూటరు స్టార్టు చేశాను.

ఆఫీసులో పని కూడా సరిగ్గా చెయ్యలేకపోయాను. ఆలోచనతో వేగిపోతున్న నేను ఫోన్ మోగటంతో ఉలిక్కిపడి రిసీవర్ చేతిలోకి తీసుకొని యధాలాపంగా 'హలో' అన్నాను.

"హలో! నేను ప్రమీలను మాట్లాడుతున్నాను." ఆ అమృతఝరిలో మునిగిపోయాను. మనసుకీ శరీరానికి కూడా బలం వచ్చినట్లయింది.

"ఏమిటీ! కబుర్లు చెప్పండి" ఉషారుగా అన్నాను.

"కబుర్లంటూ ప్రత్యేకంగా ఏమీలేవు కానీ.... మనిద్దరం ఇంత మంచి స్నేహితులం అయ్యాక ఇంకా కలుసుకోకపోవటం నాకేం నచ్చలేదు." ఉపోద్ఘాతంగా అన్నది.

మగవాడ్ని....నేను అనాల్సిన మాటలు ఆ ఆడపిల్ల అంటున్నందుకు నాకు చిన్నతనమనిపించింది.

"చెప్పండి. ఎక్కడ కల్సుకుందాము? నేనే మిమ్మల్ని ఎప్పట్నించో అడుగుదామనుకుంటున్నాను. కాని....మీరేమయినా అనుకుంటారేమోనని...." మాట మధ్యలో ఆపేశాను.

"అబ్బే. ఇందులో అనుకోవటానికి ఏముందండీ! ప్రతి కథకి ఏదో ముగింపు వుంటుంది గదా! మీరు మొదలుపెట్టిన కథకి ముగింపు నేను చెబ్దామని....అవునూ మనం కల్సుకోవటం ఎక్కడో ఎందుకు? నేను మీ ఇంటికి రాకూడదా?" ఆలోచనలో పడి మాట్లాడలేదు నేను.

"మిమ్మల్ని మా ఇంటికే ఆహ్వానిద్దామంటే" నెమ్మదిగా అని ఆగిపోయింది.

"నేను మీ ఇంటికి ఎందుకు లెండి" మొహమాట పడ్డాను.

"ఎవరం ఎవరింటికి వెళ్ళొద్దు. ఏదైనా పార్కులో కలుసుకుందామా?" నవ్వుతూ అన్నది.

"ఆఁ అలాగే....చిల్డ్రన్స్ పార్కు అయితే బాగుంటుంది కదూ!" నవ్వుతూ అన్నది.

"అవును, అక్కడున్న ఏనుగుబొమ్మ దగ్గర మీరు రోజా పువ్వు పట్టుకొని నుంచోండి. నేను వచ్చి కలుస్తాను." మంచి ప్లాను తట్టిందన్న ఆనందంతో అన్నాను.

"మంచి అయిడియా! నేను మీరు చెప్పినట్టే వస్తాను. మరి....మీరు ఎలా కన్పిస్తారు? చేతిలో ఏం పట్టుకొని వస్తారు?" అల్లరిగా నవ్వినట్లయింది. మన మాటలు మనకే తిప్పి కొట్టటంలో ఈ ఆడవాళ్ళు ఎంత సమర్థులు! "నేనూ ఎర్ర గులాబి పువ్వు పట్టుకొని వస్తాను. మర్చిపోకండి. ఈ సాయంకాలమే కలుసుకుందాము" ఫోన్ పెట్టేయబోతూ అన్నాను.

"ఓ. కే. థాంక్స్...." ప్రమీల ఫోను పెట్టేసింది.

ఆ సాయంత్రం ఆనందంగా ఈల వేసుకుంటూ ఇంట్లోకి అడుగు బెట్టిన నేను ఆవేదన మూర్తీభవించినట్లు నిర్లిప్తంగా కూర్చున్న రాణీని చూసి గతుక్కుమన్నాను. మా పెళ్ళయిన ఈ ఏడాది నుంచి రాణి అంత నిరుత్సాహంగా వుండటం చూడలేదు.

"ఏమిటి రాణీ అలా వున్నావ్? ఒంట్లో బాగోలేదా?"

"మనసు బాగోలేదు."

చటుక్కున నాకు మాధవరావు గుర్తుకొచ్చాడు. వాడేదైనా హద్దుమీరి అన్నాడేమో....

"ఎందుకు బాగోలేదు? ఆఫీసులో ఏవైనా గొడవలొచ్చాయా?"

లేదన్నట్లు తలూపింది.

"ఏమండీ!" కాఫీ ఇస్తూ పిల్చింది. ఏమిటన్నట్లు చూశాను.

"ఈరోజేమిటో నాకు డల్‌గా వుంది. కాసేపు అలా పార్కులోకి వెళ్ళి కూర్చుందామా!" జుట్టు చిక్కు తీసుకుంటూ అడిగింది.

"పార్కుకా.... సారీ రాణీ! ఈ రోజు కొంచెం పనివుంది" మరోసారి పౌడర్ రాసుకొని....తొంగి చూస్తున్న తెల్ల వెంట్రుకలను పీకి పారేసి శ్రద్ధగా తల దువ్వుకున్నాను.

"రేపెళ్దాము" స్ప్రే చేసుకుంటూ అన్నాను.

"రేపా? రేపు మీకు బాగుండదేమో... అయినా మీరు ఇప్పుడెక్కడికి? సెంటు పూసుకొని తయారవుతున్నారు?" కోపంగా అన్నది రాణి.

"రేపు తప్పకుండా వెళ్దాము. ఈ రోజొక ఫ్రెండుని అర్జెంటుగా కలుసుకోవాలి." మరో మాటకి అవకాశం ఇవ్వకుండా చంగున స్కూట రెక్కి స్పీడ్ పెంచాను. నేను ప్రమీలను కలుసుకోవాలనుకుని అంత హడావుడిగా బయల్దేరటం నా వాహనానికి అంత ఇష్టం లేనట్లుంది. టైరు పంక్చరయింది. నేను విసుక్కుంటూ, చిరాకు పడుతూ ఇంకో టైరు వేసుకుని, పంక్చరుపడ్డ టైర్ని వర్కుషాపులో ఇచ్చేసి ఆదరా బాదరా పూలకొట్టు దగ్గరికొచ్చి ఒక అరవిచ్చిన రోజాని కొని ఆత్రంగా పార్కులోకి వచ్చి స్కూటరు పార్కు చేశాను.

గబగబా అడుగులేసుకుంటూ ఏనుగు బొమ్మ దగ్గరకు నడిచాను. రోజ్ కలర్ చీరలో రోజా పువ్వు పట్టుకొని నుంచున్న అందమైన యువతిని దూరాన్నించే చూశాను. ఇంకొంచెం వేగంగా ముందుకెళ్ళాను.

నా చేతిలోని గులాబీని చూసి నన్ను గుర్తుపట్టినట్లు నెమ్మదిగా అందంగా నవ్వింది నా రాణీ—ప్రమీలా రాణి. ఆ నవ్వులో ఆడ మనసు, మగబుద్ధి స్పష్టంగా కన్పించాయి నాకు. నా చేతిలోని పువ్వు ఎప్పుడు జారిపోయిందో 'నేను.... నేను....' తత్తరపాటుగా అన్నాను.

"మీరెవరో నాకు తెల్సు." వేలితో చూపిస్తూ ముభావంగా అన్నది. ఆమె చూపించిన వైపు చూశాను. పువ్వు నుంచి పువ్వుకు తిరుగుతున్న తుమ్మెద. □